బచ్చన్నపేటలో నిరసన తెలుపుతున్న నాయకులు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 9 : ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులు, కార్మికులు, నిరుద్యోగులకు వ్యతిరేకంగా చట్టాలు తెస్తున్నందున దీనిని తిప్పికొట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తాడెం రాములు, కార్యదర్శి ఇంజ ఎల్లయ్య ప్రజలను కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. ఉపాధిహమీ పథకానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలన్నారు. ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించే ధర్నాకు అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని వారు కోరారు కార్యక్రమంలో నాయకులు గంగర బోయిన సమ్మయ్య, మణెమ్మ, కవిత, కలమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

మల్లికాంబ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మృతురాలి కుటుంబానికి పరామర్శ

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 9 : మండల కేంద్రంలోని శివునిపల్లికి చెందిన గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు బైరు బాలరాజు గౌడ్ సతీమణి మల్లికాంబ ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సమితి రాష్ట్ర అధ్యక్షుడు యెలికట్టె విజయ్‌కుమార్ గౌడ్, ప్రధానకార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ మృతురాలి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. సంఘం కోసం పనిచేసే నాయకులకు ప్రోత్సాహం అందించే మల్లికాంబ మృతి తీరనిలోటని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బైరు బాలరాజు, బత్తిని వెంకటేశ్వర్లు, బైరు నాగరాజు, బైరు శివశంకర్,కృష్ణ,శివ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ కార్యదర్శులను సత్కరిస్తున్న ముదిరాజ్ సొసైటీ సభ్యులు

ఉత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

జనగామ రూరల్, ఫిబ్రవరి 9 : ఉత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని పలువురు పేర్కొన్నారు. మండలంలోని వడ్లకొండకు చెందిన దోర్నాల మనోహర స్వామి గ్రామ కార్యదర్శిగా ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన నేపథ్యంలో ఆదివారం ముదిరాజ్ సొసైటీ సభ్యులు సత్కరించారు. నూతనంగా వచ్చిన కార్యదర్శి మధుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మనోహర స్వామి గ్రామానికి అందించిన సేవలను గుర్తు చేశారు. మానవతా హృదయంతో పలువురికి స్వచ్ఛందంగా ఆర్థిక సాయం అందించారని కొనియాడారు. నూతన కార్యదర్శి సైతం గ్రామంలో ప్రజలకు మెరుగైన సేవలందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సొసైటీ అధ్యక్షుడు రెడ్డబోయిన శ్రీను, కార్యదర్శి గువ్వ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు బోయిని సంపత్, కోశాధికారి ములకల అశోక్, సభ్యులు సురేందర్, సత్తయ్య, సిద్ధులు, ప్రభాకర్, ధర్మయ్య, రామనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★శ్రీ ఆర్ముఖ బార్ & రెస్టారెంట్ కరీమాబాద్ యందు పనిచేయుటకు వర్కర్లు వెంటనే కావలెను. సంప్రదించగలరు. సెల్ : 8019803598.

NTW-326593

BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. Contact: 9949912347, 999896 12347, 63025 53816.

NTW-332462

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

తిడుగు గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలి

జఫర్‌గడ్, ఫిబ్రవరి 9 : మండలంలోని తిడుగు గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని స్థానికులు కోరారు. ఈ మేరకు గ్రామస్తులు ఆదివారం హనుమకొండలోని ఎమ్మెల్యే కడియం నివాసంలో కలిసి వినతిపత్రాన్ని అందించారు. గ్రామంలోని ప్రధాన రహదారుల మరమ్మతులతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరగా, జూన్‌లోగా పూర్తి చేయిస్తానని కడియం శ్రీహరి హామీ ఇచ్చారని స్థానికులు విలేకరులకు వివరించారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం : సీపీఐ

జఫర్‌గడ్, ఫిబ్రవరి 9 : గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని సీపీఐ జిల్లా నాయకుడు జువారి రమేశ్ ఆరోపించారు. ఆదివారం మండలంలోని ఉప్పుగల్లులో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాక ముందు సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల పేరిట హామీ లిచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. రైతుభరోసా నిధులు నేటికీ రైతులందరికీ విడుదల కాలేదని, రైతుబీమా అమలు కావడం లేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే సీపీఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. ఇదిలా ఉండగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ తల్లి వెంకటమ్మ ఇటీవల మరణించగా మృతురాలి కుటుంబాన్ని జువారి రమేశ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మంద బుచ్చయ్య ఎండీ యాకూబ్ పాషా, పెండ్యా ల సమ్మయ్య, జాఫర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాడి గేదెల పేర ఐకేపీలో భారీ మోసం

- రూ.50 వేల విలువైన గేదెకు రూ.లక్షతో కొనుగోలు
- రెండు నెలల్లో రెండు గేదెలు, మూడు దూడలు మృతి
- కొడకండ్లలో పలువురు లబ్ధిదారులకు తీరని నష్టం

బ్యాంకు రుణంతో డ్వాక్రా గ్రూపు సభ్యులు కొనుగోలు చేసిన గేదెలు

కొడకండ్ల, ఫిబ్రవరి 9 : గ్రామాల్లో సన్న, చిన్న కారు రైతులు, భూమిలేని పేదలు పాడితో ఉపాధి పొందాలని భావిస్తే ఐకేపీ అధికారుల పర్యవేక్షణ లోపం, అవినీతి ఫలితంగా లబ్ధిదారులకు తీరని నష్టాన్ని మిగులుస్తున్నది. బ్యాంకుల్లో లక్షలాది రూపాయలు రుణంగా తీసుకొచ్చి పాడి గేదెలను కొనుగోలు చేస్తే అవి అర్ధాంతరంగా మృతి చెందుతున్నాయి. ఐకేపీ అధికారులు వీటికి ఇన్సూరెన్స్ చేయించామని చెబుతున్నా బాధిత లబ్ధిదారులకు మాత్రం పరిహారం అందలేదు. ఫలితంగా వీరు అప్పులపాలు కావాల్సి వస్తున్నది. వివరాల్లోకి వెళ్తే.. కొడకండ్ల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మండల సమాఖ్య పరిధిలోని డ్వాక్రా గ్రూపులకు చెందిన 20 మంది సభ్యులు ఆరు నెలల క్రితం స్థానిక ఎస్‌బీఐ బ్రాంచిలో లింకేజీ రుణం తీసుకున్నారు. ఒక్కొక్కరు రూ.లక్షా 50 వేల వరకు రుణం తీసుకుని 20 గేదెలను కొనుగోలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉండి గ్రామంలో ఒక్కో గేదెకు రూ. 80 వేల నుంచి రూ.లక్ష వరకు వెచ్చించి కొనుగోలు చేశారు. వీటికి ఇన్సూరెన్స్‌తో పాటు రవాణా ఖర్చులకు మరో రూ.20 వేల వరకు చెల్లించారు. ఒక్కో గేదె రోజుకు 4 నుంచి 6 లీటర్ల వరకు పాలు ఇస్తుందని ఐకేపీ అధికారులు చెప్పారు. కానీ వాటిని ఇక్కడికి తీసుకొచ్చాక లీటరు పాలకు మించి ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. రుణం మంజూరు చేసిన సమయంలో జిల్లాలోని నవాబుపేట అంగడిలో లేదా మీకు తెలిసిన ప్రాంతాల్లో మంచి పాడి గేదెలను తీసుకుంటామని లబ్ధిదారులు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. వారి ఇష్టానుసారంగా ఏపీలోని ఉండికి తీసుకెళ్లి అక్కడ గేదెలను భారీ వ్యయంతో కొనుగోలు చేస్తే అవి సరిగా పాలు ఇవ్వడం లేదని పలువురు లబ్ధిదారులు తెలిపారు. పశువైద్యుడు పాడి గేదెలను పరిశీలించకున్నా ఐకేపీ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించారని, వీటికి బీమా చేయించామని చెబుతున్నా నేటికీ ధృవీకరణ పత్రాలు ఇవ్వలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల క్రితం ఓ గేదె చనిపోతే నేటికీ పరిహారం అందలేదన్నారు.

ఇన్సూరెన్స్ పత్రాలు ఇస్తాం..
– సత్యనారాయణ, ఐకేపీ ఏపీఎం

గేదెలను కొనుగోలు చేసిన లబ్ధిదారులకు బీమా పత్రాలు అందించలేకపోయాం. రెండు రోజుల్లో దీనికి సంబంధించిన ప్రక్రియ పూర్తి చేసి అందిస్తాం. మృతి చెందిన గేదెలకు ఇన్సూరెన్స్ వచ్చేలా కృషి చేస్తాం. బ్యాంకు రుణం మాఫీ అయ్యేలా చూస్తాం.

బతుకు దెరువు కోసం లోన్ తీసుకున్నం..

మహిళా సంఘానికి నేను అధ్యక్షురాలను. మాకు బతుకుదెరువు లేక బ్యాంకు లోన్ తీసుకున్నం. ఒక్కో బర్రెకు రూ.90 వేలు తీసుకున్నరు. బీమా, రవాణా ఖర్చులకు రూ.15 నుంచి రూ.20 వేల వరకు ఇచ్చాము. బర్రెలను తెచ్చాక పశువుల డాక్టర్ వచ్చి చెక్ చేయలేదు. ఇక్కడ కొంటే ఒక్కోదానికి రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకే వచ్చేవి. ఎక్కువ పైసలు పెట్టి తీసుకున్నా రోజుకు లీటరు పాలు ఇస్తలేదు. వీటితో మాకు ఎలాంటి లాభం లేదు. లోన్ తెచ్చుకుని నష్టపోయినం.

– వీరదాసు రమాదేవి, లబ్ధిదారు

రెండు నెలలైనా బీమా రాలె..

బ్యాంకులో రూ.లక్షా 50 వేలు అప్పు తెచ్చినం. బర్రెకు రూ.లక్ష, బీమా, ఇతర ఖర్చులకు రూ.15 వేలు చెల్లించినం. పశువుల డాక్టర్‌తో బర్రె ఆరోగ్యాన్ని చెక్ చేయించాల్సి ఉండె. కానీ ఐకేపీ అధికారులు చెప్పిందొకటి. చేసింది నాలుగు నెలలకే బర్రె మృతి చెందినా బీమా సొమ్ము అందలేదు. ఇన్సూరెన్స్ కట్టినం కా బట్టి లోన్ మాఫీ అవుతుందనుకున్నాం. అధికారులను అడిగితే ఏ సమాచారం చెప్పడం లేదు.

–బొల్లి పద్మ, లబ్ధిదారు

ప్రభుత్వం ఆదుకోకుంటే ఆగమైతం..

మాకు పొలం, శెల్క లేదు. బర్లే జీవనాధారం, ఆరు నెలల క్రితం బ్యాంకులో లోన్ తీసుకుని రెండు బర్లు తీసుకున్నం. ఆంధ్రా నుంచి తీసుకొచ్చినా లీటర్ కంటే ఎక్కువ పాలు ఇయ్యడం లేదు. మేత కూడా మంచిగానే వేస్తున్నం. ఏ రోగమో ఏమోకాని శుక్రవారం ఒక బర్రె చనిపోయింది. ఒక్కోదానికి రూ.లక్ష ఖర్చు చేసినం. బీమా వస్తుందనుకుంటే అధికారులు ఏం చెప్తలేరు. మాకు ఎలాంటి ఆధారం లేదు. ప్రభుత్వం పరిశీలించి మమ్ములను ఆదుకోవాలి. లేకుంటే మేము మరింత ఆగమైతం.

– గాయాల యాదమ్మ, లబ్ధిదారు

కృషి, పట్టుదలతో విద్యార్థులు చదువులో రాణించాలి

విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

జఫర్‌గడ్, ఫిబ్రవరి 9 : విద్యార్థి దశలోనే ప్రతిఒక్కరూ లక్ష్యంతో చదువులో రాణించాలని డీటీఎఫ్, అవోపా సంఘం ప్రతినిధులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో 10వ తరగతి విద్యార్థులకు ట్యాలెంట్ టెస్ట్ నిర్వహించారు. సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ పోటీ పరీక్షలపై ప్రతి విద్యార్థికి అవగాహన కల్పించేందుకు ట్యాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలైన తమ్మడపల్లి(జీ) జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని చిలువేరు మౌనశ్రీ, సముద్రాల తేజస్విని, జఫర్‌గడ్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జబీన్ ఫాతిమాకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్, అవోపా ప్రతినిధులు సురేశ్, బెలిదె పూర్ణచందర్, దొడ్డ రాజ్‌కుమార్, బోనగిరి శ్రవణ్‌కుమార్, గందె సోమన్న, ఉపాధ్యాయులు చిలుకమర్రి వెంకటాచార్యులు, బజ్జూరి మెడికల్ కృష్ణమూర్తి, బెలిదె హరిశంకర్, అక్షిత్, అజిత్ ఖాన్ పాల్గొన్నారు.

స్నేహితుల ఆర్థిక సాయం

జఫర్‌గడ్, ఫిబ్రవరి 9 : మండల కేంద్రానికి చెందిన మొగిలిపాక మల్లేశం ఇటీవల మృతి చెందగా ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను చిన్ననాటి స్నేహితులు పరామర్శించారు. మల్లేశం మృతి కుటుంబానికేగాక మిత్రులకు తీరని లోటన్నారు. అనంతరం రూ.31 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

జనగామ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పోకల జమున



సిద్దెంకిలో కార్యకర్తలకు ఓటరు లిస్టు ఇస్తున్న జమున



వెల్దండలో నిర్వహించిన సమావేశంలో కార్యకర్తలు

జనగామ రూరల్, ఫిబ్రవరి 9 : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని, ఇందుకోసం అందరూ సన్నద్ధం కావాలని జనగామ మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ పోకల జమున అన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని సిద్దెంకి, ఎల్లంలలో బీఆర్ఎస్ శ్రేణులతో సమావేశాలు నిర్వహించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని జమున సూచించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలంతా ఆగ్రహంగా ఉన్నారని, ఆ పార్టీకి గుణపాఠం చెబుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు, మాజీ కౌన్సిలర్లు బాల్లె కమలమ్మ, మహ్మద్ యాకుబ్ పాషా, పానుగంటి ప్రవీణ్, చిగురు నవీన్, రావుల ప్రశాంత్, మాజీ సర్పంచులు ఎనమల స్వర్ణలత, ఎర్ర సుజాత, గ్రామ అధ్యక్షుడు మడిపల్లి సుధాకర్‌గౌడ్, బక్క శ్రీను, నాయకులు పుప్పాల మల్లయ్య, కరుణాకర్, బీదని రవీందర్, సిద్ధులు, చందు, మహేశ్, గాజుల నరేశ్‌యాదవ్, గట్టు కిశోర్, కమ్మరి భాస్కర్, నాగరాజు, రవి, స్వామి, యాదగిరి, ఉప్పలయ్య, శ్రీను, మధు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

నర్మెట : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిలు, జనగామ పట్టణ మాజీ అధ్యక్షుడు బండ యాదగిరిరెడ్డి, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ పిలుపునిచ్చారు. మండలంలోని హన్మంతాపూర్, వెల్దండలో బీఆర్ఎస్ కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నాడని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పి బీఆర్ఎస్ అభ్యర్థులకు ఘన విజయం చేకూర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్ర వెంకటరమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, నాయకులు చల్ల అంజయ్య, వంగ ప్రణీత్ రెడ్డి, చేర్యాల సత్యనారాయణ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి కడియం, తాటికొండ పరామర్శ

మృతదేహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెలే రాజయ్య

చిల్పూరు, ఫిబ్రవరి 9 : మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మారెపల్లి లలితాదేవి భర్త శ్యామ్‌కుమార్ రెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి వేర్వేరుగా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి మాలోత్ రమేశ్‌నాయక్, నాయకులు జనగామ యాదగిరి, కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాం బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకన్న, నాయకులు మామిడాల లింగారెడ్డి, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, యాదవరెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు, సంపత్‌రెడ్డి, చల్లా మహేందర్ రెడ్డి, రవీందర్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 9 : జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివే జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు (స్పెషల్ 2) సజావుగా జరిగాయని డీఐఈవో జితేందర్ రెడ్డి తెలిపారు. ఏడో రోజు ఆదివారం జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాల్లో ఉదయం జరిగిన ప్రాక్టికల్స్‌కు జనరల్ విభాగం విద్యార్థులు మొత్తం 201 మందికిగాను 197 మంది హాజరుకాగా, నలుగురు గైర్హాజర్ అయినట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్స్‌కు జనరల్ అండ్ ఒకేషనల్ విభాగం విద్యార్థులు 262 మందికిగాను 255 మంది హాజరుకాగా, ఏడుగురు గైర్హాజర్ అయినట్లు తెలిపారు. జనగామ ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాలను డీఐఈవో జితేందర్‌రెడ్డి సందర్శించగా, స్టేషన్ ఘన్‌పూర్, జఫర్‌గడ్ పరీక్ష కేంద్రాలను డీఈసీ మెంబర్లు శ్రీనివాస్, శేఖర్ పరిశీలించారు.

ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీహరి

వరంగల్, ఫిబ్రవరి 9(నమస్తే తెలంగాణ ప్రతినిధి): షెడ్యూల్డ్ కులాల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ల కోటాను పెంచాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీల జనాభా 15 శాతం ఉందని, అందుకే ఆ మేరకు రిజర్వేషన్లు ఇచ్చారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 18 శాతానికి పెరిగిందని, దీని ప్రకారం రిజర్వేషన్లను 18 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచి మూడు గ్రూపులుగా వర్గీకరణ చేయాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై కొన్ని కులాల వారు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను స్వీకరించి, ఆ మేరకు ఎవరికీ నష్టం కలుగకుండా వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం తుది ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. 30 ఏండ్లుగా ఎస్సీ వర్గాలు కోరుకుంటున్న వర్గీకరణ అంశానికి అన్ని ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు ఇస్తూ వచ్చాయని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ అనివార్యమైందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తవుతున్నని చెప్పారు. బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలనే పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పును శిరసావహిస్తానని చెప్పారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉప ఎన్నిక వస్తే తప్పకుండా పోటీలో ఉంటానని, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పారు. ఏడాదిలో రూ.800 కోట్ల నిధులు తెచ్చానని, మరో రూ.200 కోట్లు మంజూరు కానున్నాయన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ అయ్యిందని, కొత్తగా కోర్టు ప్రారంభించామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మొదటి విడతలోనే స్టేషన్ ఘన్‌పూర్‌కు మంజూరయ్యిందని చెప్పారు. 100 పడకల ఆసుపత్రి, రెవెన్యూ డివిజన్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్, 3500 ఇందిరమ్మ ఇండ్లు.., వేలేరు, చిల్పూరు మం డల కార్యాలయాల కాంప్లెక్స్‌లు, దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ పనులు, దేవునూరు గుట్ట ఏకో టూరిజం పార్కు పనులకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు.

కులగణన కాదది.. కాంగ్రెస్ కుట్రల లెక్క

లింగాలఘనపురం. ఫిబ్రవరి 9 : బలహీనవర్గాలను మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ కుట్రల లెక్కలతో కులగణన చేసింది. సమాజంలో సుమారు 60 శాతం వరకు బలహీనవర్గాల జనాభా ఉంది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్ర భుత్వం దీన్ని మరుగున బెట్టి ఓసీల సంఖ్యను ఎక్కువగా నమోదు చేయించి బడుగు వర్గాల సంఖ్యను తగ్గించింది. అణగారిన వర్గాలను అణిచివేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కపట నాటకాలు ఆడుతున్నది. ఎన్నికలకు ముందు ఎన్నో వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ అమలులో విఫలమైంది. బీసీలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదు. కళ్లు మూసుకుని పిల్లి పాలు తాగినవైనంగా కాంగ్రెస్ కులగణన చేపట్టింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.

- బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల కన్వీనర్

కాంగ్రెస్ పాలనలో బీసీలకు అన్యాయం

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 9 : 'కుల గణన' సర్వే పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసింది. బీసీల జనాభాను తగ్గించి మంత్రులు లెక్కలు చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి ఏపీలో 16 లక్షలకు పైగా ఉన్న పద్మశాలీల సంఖ్యను ప్రస్తుతం కేవలం 12 లక్షలు మాత్రమే ఉన్నట్లు లెక్కల్లో చూపారు. బీసీల్లోని మిగతా కులాల సంఖ్య ఎంతనేది చెప్పనేలేదు. గతంలో కన్నా రెండు రెట్లు పెరగాల్సిన పద్మశాలీల సంఖ్యను చాలా వరకు తగ్గించారు. ఈ లెక్కలన్ని కూడా బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయి. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్య పరంగా బీసీ కులాలకు నష్టం కలిగించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ సర్వే నివేదికలు ఉన్నాయి. కుల గణన సర్వేపై ప్రభుత్వం పునః సమీక్ష నిర్వహించి రీ సర్వే చేపట్టాలి. అలాగే బీసీలకు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలి.

-వేముల బాలరాజు, పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు

విద్యార్థులకు బహుమతులందిస్తున్న ప్రేమ్‌చందర్‌సింగ్

కరాటే పోటీల్లో స్టేషన్‌ఘన్‌పూర్ విద్యార్థుల హవా

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 9 :న్యూ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో స్టేషన్‌ఘన్‌పూర్ తాటికొండ, చాగల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఓవరాల్ చాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారు. విజేతలకు థాయిలాండ్‌కు చెందిన కరాటే గ్రాండ్ మాస్టర్ ప్రేమ్‌చందర్‌సింగ్, సినీనటుడు భానుచందర్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పెసరు సారయ్య, వంగ శ్రీనివాస్, రజాక్, జావిద్ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌ల